


# స్ట్రయిట్ స్టిచ్

ఈ టుటోరియల్ లో, మీరు ఉషా స్ట్రయిట్ స్టిచ్ సూయింగ్ మెషిన్ గురించి అన్ని విషయాలూ తెలుసుకుంటారు.






ధన్యవాదాలు మరియు స్వాగతం. ఈ టుటోరియల్ లో మీరు ఉషా స్ట్రయిట్ స్టిచ్ కుట్టుమెషిన్ కి సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకోబోతున్నారు. మా దగ్గరుండే మెషిన్లలో ఇది సింపుల్ గా ఉంటుంది, నేర్చుకోవటం కూడా తేలికే.


ఈ టుటోరియల్ ని జాగ్రత్తగా చూడండి. అవును, మొదట్లో ఇది కాస్త కష్టమనిపించవచ్చు, కానీ నా మాట నమ్మండి. మీరు త్వరలోనే దీనిపైన పట్టు సాధిస్తారు. ఇక మొదలుపెడదామా?

బాబిన్ కి దారం ఎలా చుట్టాలన్న అంశంతో మొదలుపెడదాం. నేను చేసేది చూడండి. మనం బాబిన్ కేస్ తో స్టార్ట్ చేద్దాం.

స్లైడ్ ప్లేట్ ఓపెన్ చేసి, బాబిన్ కేస్ తీయాలి. తర్వాత, బాబిన్ కేస్ నుంచి బాబిన్ తీయాలి.  స్పూల్ నుంచి దారాన్ని తీసి బాబిన్ వైండర్ టెన్షన్ బ్రాకెట్ లోంచి పోనివ్వాలి. బాబిన్ వైండర్ స్పిండిల్ లో బాబిన్ ని ఇలా దూర్చాలి. తర్వాత బాబిన్ ని పట్టుకోవటం కోసం బాబిన్ వైండర్ లాక్ ని నొక్కాలి.

ఎడమ చేత్తో బ్యాలన్స్ వీల్ ని పట్టుకుని, నేను చేస్తున్నట్టు స్టాప్ మోషన్ ను వదులుచెయ్యాలి. ఇలా చెయ్యడం వల్ల ఫ్లైవీల్ నుంచి మెషిన్ డిస్ కనెక్ట్ అవుతుంది.










మెషిన్ ని స్టాట్ చెయ్యండి. బాబిన్ నిండుగా దారం చుట్టుకున్న తర్వాత, తానంతట అదే ఆగిపోతుంది. దారం కట్ చెయ్యాలి. దారం నిండిన బాబిన్ ను తీసిన తర్వాత ఇలా స్టాప్ మోషన్ ను టైట్ చెయ్యాలి. ఇప్పుడు ఈ విధంగా బాబిన్ కేస్ లో బాబిన్ ఉంచండి. ఇప్పుడు దారం క్లాక్ వైజ్ డైరక్షన్లో దారి వచ్చేలా చూడాలి. బాబిన్ కేస్ స్లాట్లోకి దారాన్ని లాగాలి. తర్వాత దానిని టెన్షన్ స్ప్రింగ్ కింద నుంచి డెలివరీ ఐ లోకి తీసుకొచ్చి సుమారు పది సెంటీమీటర్లు అంటే నాలుగ అంగుళాలు దారం అదనంగా లాగాలి.

ఇప్పుడు, షట్టర్ లో దారి చుట్టిన బాబిన్ ఉంచిన బాబిన్ కేస్ ను ఎలా ఉంచాలి. షట్టర్ రేస్ లో నేరుగా బాబిన్ కేస్ ను దూర్చి, స్లాట్ లో బాబిన్ కేస్ స్టాపర్ సరిగ్గా ఫిక్సయిందో లేదో చూసుకోవాలి. బాబిన్ కేస్ క్లచ్ ని వదిలెయ్యాలి. దాంతో బాబిన్ కేస్ ఖచ్చితంగా కూర్చుంటుంది.

ఇప్పుడు కుట్టటం మొదలుపెట్టడానికి ముందు చివరిగా ఇంకో పని చెయ్యాలి. మెషిన్ కి దారం ఎలా దూర్చాలో తెలుసుకుందాం. అదెలాగో మీకు చూపిస్తాను.

ముందుగా, బ్యాలన్స్ వీల్ ను మీవైపు తిప్పుతూ, త్రెడ్ టేక్ అప్ లీవర్ ను దాని ఎత్తైన స్థితికి తీసుకెళ్ళాలి. తర్వాత ప్రెసర్ ఫూట్ ను పైకెత్తాలి. ఫేస్ ప్లేట్ పైన ఉండే త్రెడ్ గైడ్ మీదుగా దారాన్ని లాగాలి. ఆ దారాన్ని పట్టుకొని, కిందకు లాగి, త్రెడ్ టెన్షన్ యూనిట్ లోకి ఈవిధంగా పోనివ్వాలి.

ఇక్కడ దారాన్ని చెక్ స్ప్రింగ్ లోకి పోనివ్వాలి. తర్వాత దారాన్ని త్రెడ్ టేకప్ లీవర్ లో వెనుక నుంచి ముందుకు ఇలా దూర్చి బయటకు తీయాలి. ఇప్పుడు దారాన్ని కిందికి లాగి, ఈ విధంగా ఫేస్ ప్లేట్ త్రెడ్ గైడ్ లోకి పోనివ్వాలి. ఇప్పుడు దారాన్ని కిందికి లాగి, నీటిల్ బార్ త్రెడ్ గైడ్ లోకి పోనివ్వాలి. ఈ చివరి స్టెప్ కోసం, దారాన్ని సూది బెజ్జంలో కుడి నుంచి ఎడమకు దూర్చాలి.

సూదిలో దూర్చిన దారాన్ని చేత్తో పట్టుకుని, ఫ్లై వీల్ ని తిప్పుతూ, సూదిని, నీడిల్ హోల్ లోకి పోనివ్వాలి. ఆ సూది మళ్ళీ పైకి వచ్చేవరకు ఫ్లైవీల్ తిప్పుతుండాలి. బాబిన్ దారాన్ని పైకి లాగడానికి సూది దారాన్ని లాగాలి.



పైదారం బిగుతుని ఈవిధంగా సవరించాలి. త్రెడ్ టెన్షన్ నాబ్ ను ఇలా తిప్పుతూ దారాన్ని వదులు చెయ్యాలి. ఆ దారాన్ని టైట్ చెయ్యడానికి ఇలా తిప్పాలి. కుట్ల ఫైనల్ ఫినిష్ ఖచ్చితంగా రావడానికి ఇది చాలా ముఖ్యం. దారం బిగుతు ఖచ్చితంగా ఉండాలి. ఒకవేళ అది వదులుగా ఉంటే ప్రతీ కుట్టులో దారం చిక్కుపడుతూ, కుట్టటం కష్టంగా ఉంటుంది. అదే దారం బిగుతుగా ఉంటే అది తెగిపోతూ ఉంటుంది.



స్టిచ్ రెగ్యులేటర్ నాబ్...వేసే కుట్టు పొడవుగా ఉండాలన్నా, పొట్టిగా కావాలనుకున్నా, దీనిని అడ్జస్ట్ చేసుకుంటే సరిపోతుంది. ఈ నాబ్ ను పూర్తిగా కిందకు దించామంటే, రివర్స్ స్టిచ్చింగ్ కూడా చేసుకోవచ్చు.

ఇప్పుడు దారం ఎలా మార్చాలో తెలుసుకుందాం.



సూదిని మార్చడానికి నీడిల్ క్లాంప్ స్క్రూను వదులు చెయ్యాలి. తర్వాత సూదిని కిందికి లాగాలి. ఇంట్లో వాడే కుట్టు మెషిన్ కి వాడే సూది తల భాగం... ఒకవైపు చదునుగాను, ఇంకోవైపు గుండ్రంగానూ ఉంటుంది. సూదిని మెషిన్ కి బిగించేటప్పుడు, చదును భాగం నీడిల్ బార్ వైపు ఉండేలా చూసుకోవాలి.

తర్వాత, షట్టర్ ని ఎలా శుభ్రం చేయాలో మీకు నేర్పిస్తాం.




స్లైడ్ ప్లేట్ ని పైకెత్తి, షట్టర్ రేస్ నుంచి బాబిన్ కేస్ ను బయటకు తీయాలి. షటల్ రేస్ క్లాప్ లు తిప్పి, షటల్ ని బయటికి తీయాలి. మెత్తని గుడ్డతో షటల్ రేస్ ను శుభ్రం చెయ్యాలి. షటల్ ను మళ్ళీ అదే చోట పెట్టాలి.

షటల్ హూక్ రింగ్ కి ఇక్కడ ఒక బుడిపి ఉంటుంది. ఇది షటల్ రేస్ పైన ఉండే గాడిలో సరిగ్గా కూర్చున్నప్పుడే షటర్ రింగ్ సాఫీగా లోపలకు వెళ్తుంది. క్లాంపులు తిప్పి, షటల్ రేస్ ను మూసెయ్యాలి. అందులో బాబిన్ కేస్ పెట్టి, స్లైడ్ ప్లేట్ ని మూసెయ్యాలి.







చివరగా మీరు చెయ్యాల్సిందేంటంటే, మెషిన్ సాఫీగా పని చెయ్యాలంటే, దానికి అప్పుడప్పుడు ఆయిల్ పట్టిస్తూ ఉండాలి. అసెసరీ బాక్స్ లో ఒక ఆయిల్ బాటిల్ ఉంటుంది. కుట్టు మెషిన్ తో పాటు దీనిని కూడా ఇస్తారు. ఇక్కడ సూచించిన రంధ్రాల్లో మాత్రమే ఆయిల్ చుక్కలు వెయ్యాలి.

ఒకవేళ మీరు మెషిన్ ను వారానికి ఒకసారి వాడితే, నెలకోసారని అయిల్ వెయ్యాలి. ఒకవేళ మీ మెషిన్ ని నెలకు ఒకసారి మాత్రమే వాడుతుంటే గనుక, మూడు నెలలకు ఒకసారి ఆయిల్ చుక్కలు వెయ్యండి. ఈ మెషిన్ లు ఇంకో మోడల్ గానూ దొరుకుతుంది. దానికి గట్టి బేస్, కవర్ కూడా ఉంది. దానిని చేత్తో కూడా తిప్పొచ్చు. ఉషా కంపెనీ నుంచి చిన్న సైజు కుట్టు మెషిన్ ని కోరుకునే వారి కోసం వీటిని తయారుచేసారు. దీనిని చేత్తో అలాగే కాలితోనూ తిప్పొచ్చు. ఈ టుటోరియల్ మీకు బాగా నచ్చిందనుకుంటున్నాం.